ప్రజాశక్తి

మంగళవారం 10 డిసెంబర్ 2024 | 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

యూనిట్లు 52.. బిల్లు రూ.9216

అధిక విద్యుత్ బిల్లుతో వినియోగదారుడు బెంబేలు

ప్రజాశక్తి-కొండపి

విద్యుత్ వాడకం తక్కువయినా బిల్లు మాత్రం అత్యధికంగా రావడంతో విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గృహ అవసరాలకు వాడుకొనే విద్యుత్ వినియోగదారులకు కూడా విద్యుత్ శాఖ ఇష్టారీతిన సంబంధం లేని ఛార్జీల పేరుతో అత్యధిక మొత్తం చెల్లించాలని బిల్లు ఇస్తోంది. కొండపి పంచాయతీలోని కట్టావారిపాలెం గ్రామానికి చెందిన రావెళ్ల బ్రహ్మయ్య చెందిన సర్వీసు నెంబరు.4522115000145తో డిసెంబర్‌లో తీసిన బిల్లు మొత్తం రూ.9216 వచ్చింది. ఈయన వాడిన విద్యుత్ 52 యూనిట్లు మాత్రమే. దానికి ఇతర ఛార్జీలు కలిపి రూ.248 నమోదు చేయగా అరియర్స్ పేరుతో రూ.8968 వేసి.. మొత్తం రూ.9216 కట్టాలని బిల్లు పంపారు. రూ.200 లేదా రూ.300 అయితే కడతాం గానీ రూ.9216 బిల్లు వేస్తే ఎలా కట్టాలని బ్రహ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ వారికి సంప్రదించగా వాళ్లు సరైన సమాధానం చెప్పడం లేదని వాపోతున్నారు.


APCPDCL
ELECTRICITY BILL CUM NOTICE
(As Per APERC REG. NO. 5 of 2004)
CIRCLE PRAKASAM
BILL DATE 09-12-24 03:27
BILL NUMBER 2830
R BRAHMAIAH
USC NO 4522115000145
SECTION KONDEPI
DISTRIBUTION 15 KATTAVA
SBM ID P4522WA T1201
MACHINE CODE 0
DTR Code 303521430102
METER NO 01491294
Meter Seals 000000.
Bill Method SI-IrDA
CONTRACTED LOAD .26KW
CONNECTED LOAD .26KW
PURPOSE OF SUPPLY NA
CATEGORY DESC DOMESTIC (A)
CAT 1 SUB CAT:1 PH :1
PRESENT PREVIOUS
MTR STATUS 01 01
KWH 9094 9042
KVAH 0 0
SOLAR 0 0
BILLING PERIOD Nov 24 - Dec 24
OLD MTR KWH 0
OLD MTR KVAH 0
BILLED UNITS 52 Kwh/0 Kvah
AVERAGE UNITS 70
SOLAR EXPORT UNITS 0
NET UNITS 0
Bill Type KWH BILLING
Metering Type LT SIDE
RECORDED M.D : 1.24kVA MF :1.00
BILLED M.D :1.00 kVA PF :0.00
MIN/ENERGY CHRGS 123.00
FIXED CHARGES 10.00
CUSTOMER CHARGES 30.00
ELECTRICITY DUTY 3.12
INTEREST ON ED 0.00
SURCHARGE 0.00
GRID CHARGES 0.00
SHORT FALL 0.00
OTHER CHARGES 0.00
ADJUSTMENTS 0.00
TRUE-UP (29/36) 22.70
FPPCA Charges (04/22) 26.79
FPPCA Charges (10/24) 32.00
Loss/Gain (+ / -) 0.39
GOVT SUBSIDY 0.00
BILL AMT 248.00
ARREARS 8968.00
TOTAL DUE 9216.00
AGL Demand 0.00
ACD Amount 0.00

రూ.9216 వచ్చిన మొత్తం బిల్లు

దరఖాస్తుల స్వీకరణ ఎప్పుడో.?

- కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు, పట్టాల కోసం ఎదురుచూపులు
- మరో వైపు బోగస్ పేరుతో పింఛన్ల ఏరివేతల ప్రక్రియ



యద్దనపూడి మండలం, పూనూరులో పింఛన్ల వెరిఫికేషన్ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సంక్షేమ పథకాలకు కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు పేదలు ఎదురుచూస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఇంకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి రాలేదు. దీంతో అర్జీ పెట్టుకోవడానికి మార్గం లేకుండా పోయింది. కాగితాలపై రాసి ఇస్తే బుట్టదాఖలు కావడం తప్ప పరిష్కారం లేదు. సచివాలయాలకు వెళ్లి అడిగితే ఆరు నెలలుగా సిబ్బంది ఇదే చెబుతున్నారు. అప్లికేషన్లకు అనుమతి రాలేదని చెప్పి పంపుతున్నారు. సంక్షేమ పథకాలన్నీ గత ప్రభుత్వ హయాంలో పెద్దఎత్తున చేపట్టారు. లబ్ధిదారులకు ఖాతా ల్లోనే డబ్బులు పడ్డాయి. ఆ ప్రక్రియ కూడా ఇప్పుడు ఆగిపోయింది. పెన్షన్లకు మాత్రమే ఇస్తున్నారు. కొత్తగా గ్యాస్ పథకం అమలులోకి వచ్చింది. ఇక కొత్తగా రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇళ్లస్థలాల కోసం ధరఖాస్తు పెట్టుకోవడానికి అనుమతి రాలేదు. ఏ తరహా దరఖాస్తులనూ తీసుకోవడం లేదు. అన్ని పథకాలకు ఇప్పుడు సచివాలయంలోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. ఆ ప్రక్రియ ఇప్పుడు నడవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పెట్టుకోవడానికి అవకాశం వస్తుంది. వితంతువులూ పెన్షన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వంలో రాని వాళ్లూ ఇప్పుడు కొత్తగా పెట్టుకొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. వీరంతా ఆరు నెలలుగా ఎప్పుడెప్పుడు దరఖాస్తులు స్వీకరిస్తారా.? ఎప్పుడు కొత్త పింఛన్లు ఇస్తారా? అని ఎదురు చూస్తున్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం కూడా కొత్తగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల సంఖ్యను పెంచితే ఆర్థిక భారం పడుతుందనే భయంతో ఏరివేతలకు శ్రీకారం చుట్టింది. బోగస్ పేరుతో మొదటగా పెన్షన్లపై దృష్టి సారించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను కూడా పెట్టారు. పైలట్ ప్రాజెక్టుగా కొన్ని గ్రామాలు ఎంపిక చేసుకొని పెన్షన్ల పరిశీలన చేస్తున్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో చిలకపాడు గ్రామాన్ని ఇందుకు ఎంపిక చేశారు. ప్రతి నియోజకవర్గంలోనూ అన్ని గ్రామాల్లోనూ ఏరివేతలపై అధికారులు దృష్టి సారించారు. ప్రభుత్వం మారినప్పుడల్లా ఇదే తంతు సాగడం సహజం. ఇక వికలాంగులకు ఇచ్చిన పెన్షన్లలోనూ భోగస్ ఉన్నట్లు అనుమానిస్తున్నారు. వాటిపైనా విచారణ చేపట్టారు. ప్రభుత్వ హాస్పిటళ్ల నుంచే జారీ చేసే సర్టిఫికెట్లలో అక్రమాలు జరిగినట్లు భావిస్తున్నారు. వీటిపైనా పరిశీలన చేపట్టారు. వ్యాధి లేకున్నా ఉన్నట్లుగా సర్టిఫికెట్లు ఇచ్చారని సమాచారం. అలాంటి వాటిని అడ్డుపెట్టుకొని పెన్షన్లు పొందారని అనుమానిస్తున్నారు. ఈ తరహా పెన్షన్లపైనా నిఘా ▶ 2లో

ప్రాణాలు బలిగొంటున్న టిప్పర్లు

- అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగే కారణం
- రహదారి భద్రతపై లోపించిన పోలీసుల పర్యవేక్షణ



టిప్పర్ ఢీకొట్టడంతో జరిగిన ప్రమాదం (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని రహదారులు ప్రమాదాలతో రక్తసిక్తమవుతున్నాయి. ప్రధానంగా రహదారుల నిర్మాణంలో భాగంగా రోడ్లపై అతివేగంగా వెళుతున్న టిప్పర్లు మనుషుల ప్రాణాలను బలిగొంటున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన టిప్పర్ల డ్రైవర్లు వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ప్రాణాలను తీస్తున్నారు. వీరితో పాటు డ్రైవింగ్‌పై సరైన అవగాహన లేకుండా ఆటోలు నడుపుతున్న వారు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నారు. రోడ్డు పైకి వెళ్లాలంటేనే ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు.అతి వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌తో పాటు మద్యం సేవించి వాహనాలను నడపడం, గుంటలతో ఉన్న రహదారులు, రోడ్డు నిర్మాణాలు లోపభూయిష్టంగా ఉండడం తదితర కారణాలతో జాతీయ రహదారులతో పాటు గ్రామీణ రోడ్లలో కూడా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

జిల్లాలో ఉన్న మూడు జాతీయ రహదారులను అనుసంధానం చేస్తూ తెలంగాణా రాజధాని హైదరాబాద్ వెళ్లేందుకు సులభతరమైన మార్గంగా ఉన్న వాడరేవు-పర్చూరు-పిడుగురాళ్ళ జాతీయ రహదారి విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇందు కోసం పర్చూరు సమీపంలోనే సదరు నిర్మాణ కంపెనీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుంది. ఇక్కడ నుంచి రహదారి పనుల కోసం వెళుతున్న టిప్పర్లు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. రహదారి నిర్మాణం కారణంగా ఇక్కడ రోడ్లు ఇరుగ్గా ఉన్నాయి. మార్జిన్ కూడా సక్రమంగా లేదు. అతివేగంగా దూసుకొస్తున్న టిప్పర్ల ధాటికి ఈ రోడ్డుపై వెళ్లాలంటేనే ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆదివారం ఒక్కరోజే పర్చూరు పరిధిలో టిప్పర్లు ఢీ కొని నలుగురు మరణించారు. గత మే నెలలో ఇక్కడి ఇరుకు రోడ్డులో వేగంగా వస్తున్న టిప్పర్ బస్సును ఢీ కొనడంతో ఆరుగురు మరణించారు. ఇక్కడి నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి డైవర్షన్ వద్ద ప్రమాద హెచ్చరికలు లేకపోవడంతో బైక్‌పై వెళుతున్న ఉద్యోగి ఒకరు నేరుగా బ్రిడ్జిని ఢీ కొట్టి మృతిచెందారు. ఈ రోడ్డులో, జాతీయ రహదారిలో మార్టూరు వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

జిల్లా పరిధిలో దిగమర్రు-ఒంగోలు 216 జాతీయ రహదారి, చెన్నై- కోల్‌కత్తా 16 జాతీయ రహదారి, నార్కెట్‌పల్లి-అద్దంకి-మేదరమెట్ల నామ్ రహదారి, వాడరేవు-పిడుగురాళ్ల రహదారులు ఉన్నాయి. ఈ నాలుగు రహదారులతో పాటు జిల్లాలోని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న రోడ్లపై నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబరు 8 వరకు 484 రోడ్డుప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో 226 మంది మరణించగా 526 మంది గాయపడ్డారు. జాతీయ రహదారులపై జరిగిన ప్రమాదాల్లో 97 మంది, రాష్ట్రీయ రహదారుల్లో జరిగిన ప్రమాదాల్లో 74 మంది మరణించారు. గతంలో ప్రతి శనివారం పోలీస్ అధికారులు నో యాక్సిడెంట్స్ డేను క్రమం తప్పకుండా నిర్వహించేవారు. రహదారి ప్రమాదాలు జరుగకుండా తీసుకోవలసిన చర్యల గురించి అవగాహన కల్పించేవారు. వేగంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్న వారిని హెచ్చరించేవారు. రోడ్డుప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు, రోడ్లపై ఇసుక డ్రమ్ములు ఉంచి వాటికి ▶ 2లో



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు

గంజాయి ముఠా అరెస్టు

- 11 మంది నిందితులను పట్టుకున్న పోలీసులు
- 4 కిలోల గంజాయి, రూ.10 వేలు స్వాధీనం
- ఒంగోలు డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో గంజాయి రవాణా, విక్రయిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో 11 మంది నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 4 కిలోల గంజాయి, రూ.10 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. డిఎస్‌పి మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ స్వీయ పర్యవేక్షణలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టి నిందితులను అరెస్టు చేశామన్నారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ కుమార్ సాహూ గత ఐదేళ్ళ నుంచి వెల్లంపల్లి స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్నారని, ఆ మిల్లు ఆగిపోయిన తరువాత అక్కడే ఉన్న గదుల్లో నివాసం ఉంటున్నాడన్నారు. ఈ క్రమంలో స్పిన్నింగ్ మిల్లు వద్ద గంజాయి తాగే మిగతా 11 మందితో పరిచయం ఏర్పడి వాళ్లతో కలిసి గంజాయి వ్యాపారం చేస్తున్నారన్నారు. ఇతనికి అవసరమైనపుడు ఒడిశా రాష్ట్రంలోని స్వగ్రామం వెళ్లి అక్కడ నుండి గంజాయిని తీసుకొని వచ్చి, వెల్లంపల్లి స్పిన్నింగ్ మిల్లు వద్ద ఉంటున్న సునీల్ బెహ్రాతో కలిసి గంజాయిని అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో నేలటూరుకు చెందిన వడేల వాసు, మణికుమార్ ప్రశాంత్ కుమార్‌తో పరిచయం పెంచుకొన్న నేపథ్యంలో వారు కూడా గంజాయిని తాగుతూ ▶ 2లో

గ్రామీణ గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులపై
ఎంపీ మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దేశంలో పెట్రోలియం, ఆయిల్, సహజ వాయువుల కంపెనీలు గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన గ్రీన్ ఫీల్డ్, పట్టణ ప్రాంతాలలో వున్న బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టుల విస్తరణపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ దేశంలో గ్రామీణ ప్రాంతాలలో కొత్త గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టుల ఏర్పాటు, పట్టణ ప్రాంతాలలో వున్న బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టుల విస్తరణపై ఆయిల్, సహజ వాయువుల బోర్డులు నిర్ణయాలు తీసుకుంటాయన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ప్రాజెక్టుల స్వభావం, రకం, ప్రాంతం, రాష్ట్రం, చట్టపర అవసరం, పర్యావరణం, అటవీ, తీరప్రాంత నియంత్రణ జోన్, వన్య ప్రాణులు, భూసేకరణ, సరైన మార్గాలు, నది, రహదారి దాటడానికి సంబంధించిన అనుమతులు, అనుకూల తలపై ఆధారపడి ప్రాజెక్టుల ఏర్పాటుకు అనుమతులు ఇస్తామన్నారు. దేశంలో రూ.2.84 లక్షల కోట్ల వ్యయంతో 78 గ్రీన్ ఫీల్డ్ కొత్త ప్రాజెక్టులు, రూ.2.81 లక్షల కోట్లతో వ్యయంతో 67 బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టుల అమలులో ఉన్నాయన్నారు. 2014 నుంచి 225 గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులు, 154 బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టుల పూర్తి అయినట్లు తెలిపారు. 2019-20 నుంచి 2023-24 వరకు లక్ష్యాలను అధిగమించామన్నారు. ప్రభుత్వం సమీక్షా సమావేశాలు, ప్రాజెక్టుల సందర్శనలు నిర్వహించి సౌకర్యాలను కల్పిస్తుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

ప్రాణాలు బలిగొంటున్న టిప్పర్లు

(మొదటిపేజీ తరువాయి)

రేడియం స్టిక్కర్లు, వేగనిరోధకాలు పెట్టి తగిన ముందు జాగ్రత్తలు తీసుకునే వారు. కానీ గత కొంతకాలంగా నో యాక్సిడెంట్స్ డే కార్యక్రమాన్ని జిల్లా పోలీసు యంత్రాంగం నిర్వహించడం లేదు.

అండర్ పాసుల నిర్మాణాలు లేక ప్రమాదాలు

జాతీయ రహదారులపై ముఖ్యమైన జంక్షన్ల వద్ద అండర పాస్‌లు నిర్మించాలన్న ప్రతిపాదనలు అమలుకు నోచుకోలేదు. దిగమర్రు-ఒంగోలు జాతీయ రహదారిలో గ్రామాలకు దారి తీసే పలు ప్రాంతాల్లో అండర్‌పాసుల నిర్మాణాలు జరపాలన్న ప్రతిపాదనలు చేశారు. అవి అమలుకు నోచుకోలేదు. దీంతో ఈ జాతీయ రహదారిని దాటుతూ తమ గ్రామాలకు వెళ్లే వారు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీంతో పాటు జాతీయ రహదారులకు అనుసంధానంగా ఉండే సర్వీస్ రోడ్ల జంక్షన్ల వద్ద అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. సర్వీస్ రోడ్లపై స్పీడ్‌బ్రేకర్లు లేకపోవడంతో జంక్షన్ల వద్ద రెండు వైపుల నుంచి వేగంగా వస్తున్న వాహనాలు ఢీ కొంటున్నాయి. జిల్లా పరిధిలో చిన్నగంజాం నుండి రేపల్లె వరకు ఉన్న 216 జాతీయ రహదారి 97 కి.మీ పొడవున ఉంది. చినగంజాం వద్ద నిర్మించిన రెండు బ్రిడ్జిల నిర్మాణం లోపభూయిష్టంగా ఉంది. ఇక్కడ రహదారి, ఫ్లై ఓవర్ బ్రిడ్జిల అనుసంధానం సక్రమంగా లేదు. బ్రిడ్జిలపై ఏర్పడిన గోతుల కారణంగా ఇనుపచువ్వలు కూడ బయటపడ్డాయి. ఈ గోతులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఇలా ఈ మార్గంలో ఉన్న అన్ని బ్రిడ్జిల వద్ద ఇదే పరిస్థితి ఉంది.

రోడ్డుప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి

జిల్లా పరిధిలో ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించాలి. ఈ బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆ ప్రాంతాలలో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. బారికేడ్లు, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటుచేయాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని జిల్లాలో మరింత విస్తృతంగా చేపట్టాలి. ప్రధానంగా టిప్పర్, ఆటో డ్రైవర్లకు పోలీసులు తరచుగా కౌన్సిలింగ్ ఇవ్వాలి.

గంజాయి ముఠా అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

అమ్ముతున్నారన్నారు. వాసు, మణి 2022లో అరకు నుండి గంజాయి తరలిస్తుండగా దేవరపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపారన్నారు. అయినా ప్రవర్తన మార్చుకోకుండా నిందితులతో కలసి గంజాయి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన ప్రశాంత్ కుమార్ సాహు, సునీల్ బెహ్రా, అభినాష్ బెహ్రా, మద్దిపాడు మండలం నేలటూరుకు చెందిన వడెల వాసు, కుంచాల మణికంఠ, కుంచాల వీరాంజనేయులు, తన్నీరు అంకమ్మరావు, నాగులుప్పలపాడు మండలం వినోదరాయుని పాలెంకి చెందిన చెన్నయపాలెం నాగ వెంకట సాయి, రాపర్లకు చెందిన సుబ్బరామిరెడ్డి, తక్కెళ్లపాడుకి చెందిన గుడిపాటి దుష్యంత్, ఒంగోలు గంటపాలెంకి చెందిన సుంకర బాల చిరంజీవి, బీహార్‌కి చెందిన సోనూ రామ్‌ను వెల్లంపల్లి గ్రామ పరిధిలో సాయి గ్లోబల్ యార్న్ టెక్స్ స్పిన్నింగ్ మిల్లు వద్ద గంజాయి అమ్ముతుండగా పట్టుకున్నారు. ఈ దాడిలో నాలుగు కిలోల గంజాయి, రూ.10 వేల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

పోలీసులకు అభినందనలు

గంజాయి ముఠాను అరెస్టు చేసి గంజాయిను స్వాధీనం చేసుకోవటంలో ప్రతిభ చూపిన ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీకాంత్‌బాబు, మద్దిపాడు ఎస్సై బి. శివ రామయ్య, ఒంగోలు టు టౌన్ ఎస్ఐ పి శివ నాగరాజు, మద్దిపాడు హెడ్ కానిస్టేబుల్స్ బి. వెంకటేశ్వర్లు, సిహెచ్.ఉమామహేశ్వరరావును జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ అభినందించారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 236/2023

షేక్ మహమ్మద్ ఇస్మాయిల్ .. వాది

వర్సస్

ఇస్లావత్ బాల నాయక్ .. ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

ఇస్లావత్ బాల నాయక్

తండ్రి ఇస్లావత్ చిన్న లక్ష్మి నాయక్,

వయస్సు 35 సంవత్సరాలు, హిందూ, వ్యాపారం,

నివాసం: బురుజుపల్లి తాండ గ్రామం, గిద్దలూరు మండలం,ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ పగిరాలపై దావా ప్లయింటు పరిహారం కోరుతూ దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 12-12-2024వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10.30 నిమిషాలకి నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 09-12-2024 ఇట్లు

శ్రీ బి.డి గిరి

శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్.

వాది తరపు అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 57/2024

సాల్వ రామయ్య అలియాస్ రాముడు .. వాది

వర్సస్

సాల్వ రామతులసమ్మ పగైరాలు .. ప్రతివాదులు

To

2వ ప్రతివాది చిరునామా

సాల్వ చిన్న రంగనాయకులు

తండ్రి లేట్ పెద్ద పోతయ్య,

హిందూ, వ్యవసాయం, వయస్సు 50 సంవత్సరాలు,

నివాసం: పూసలపాడు గ్రామం, బేస్తవారిపేట మండలం,ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ పగిరాలపై దావా ప్లయింటు పరిహారం కోరుతూ దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 12-12-2024 వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10.30 నిమిషాలకి నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 08-12-2024 ఇట్లు

శ్రీ బి.డి గిరి

శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్.

వాది తరపు అడ్వకేట్స్, గిద్దలూరు.

దరఖాస్తుల స్వీకరణ ఎప్పుడో..?

(మొదటిపేజీ తరువాయి)

పెట్టారు. రేషన్‌కార్డులపైనా వెరిఫికేషన్ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఇళ్ల స్థలాలపైనా సందేహాలున్నాయి. ప్రభుత్వం మారగానే వీటిపై ఆరంభంలో దుమారం రేగింది. పట్టాల్లో బోగస్ ఉన్నాయని తెలుగుదేశం నేతలు ఆరోపించారు. వీటిపై విచారణ చేయిస్తామని ఎమ్మెల్యే దామచర్ల మొదట్లో చెప్పారు. గత ప్రభుత్వం ఆఖరులో ఒంగోలులో ఇచ్చిన 22 వేల పట్టాలపై ఇప్పుడు ఏం చేయాలనే దానిపై తర్జనభర్జన నడుస్తోంది. ఎందుకంటే రెండు సెంట్లకు పెంచి ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియలోనే బోగస్ పట్టాదారులను ఏరివేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఏదేమైనా కొత్తగా ప్రభుత్వం నుంచి ఏది పొందాలన్నా దరఖాస్తుల స్వీకరణకు అనుమతి రావాల్సి ఉంది. ఆన్‌లైన్‌లోనే ఈ ప్రక్రియకు గ్రీన్‌సిగ్నల్ రావాల్సి ఉంది.

రక్త పరీక్షలు

ప్రజాశక్తి- పర్చూరు: మండల పరిధిలోని చిన్ననందిపాడు గ్రామస్తులకు వైద్య సిబ్బంది సోమవారం రక్త పరీక్షలు చేశారు. రక్త పరీక్షల నిర్వహణను జిల్లా వైద్య అధికారి డాక్టర్ విజయమ్మ పరిశీలించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకు న్నారు. కేన్సర్‌వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ఓ కీర్తన, బి .బాబు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

పాఠశాలకు బల్లలు అందజేత

ప్రజాశక్తి-మార్టూరు : మార్టూరు మద్ది సత్యనారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు పూర్వ విద్యార్థులు పాఠశాలకు అవసరమైన ఆరు బల్లలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయ రాలు రూత్ మెర్సీ జాయ్ పూర్వ విద్యార్థులు ఘంటసాల బంగారు బాబు, కమ్మ సుబ్బారావు, పొత్తూరి రమేష్ బాబు, పఠాన్ కరిముల్లాలను అభినందించారు.

వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో బోదకాలు వ్యాధి నివారణ కోసం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ పరిశీలించారు. వైద్య పరీక్షలను దగ్గరుండి పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ బాలకోటయ్య, సీతమ్మ, దరియా, సురేష్ పాల్గొన్నారు.

చిన్నారులకు స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలోని ఎస్‌కేఆర్ బధిరుల పాఠశాలలో చిన్నారులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. సోమవారం పాఠశాలలో మాజీ సీఎం జగన్ సతీమణి భారతి పుట్టినరోజు సందర్భంగా వైఎస్ భారతి సేవా సమితి అధ్యక్షురాలు పాటిబండ్ల రాజే సులోచన ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి కౌన్సిలర్ పాడిబండ్ల గంగయ్య, మాజీ కౌన్సిలర్ పాడిబండ్ల శారద, పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.అంజిరెడ్డి, యోహాన్, ఆంజనేయులు, ఆశీర్వాదం పాల్గొన్నారు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం:291/2023

చీతిరాల సుబ్బ రామయ్య ... వాది

వర్సెస్

1.కలకట్ల బాలమ్మ మరియు పగైరాలు..ప్రతివాదులు

To,

D1) కలకట్ల బాలమ్మ భర్త ఏసు,

D2) కలకట్ల వెంకటేశ్వర్లు తండ్రి ఏసు,

D3) కలకట్ల జేమ్స్ తండ్రి ఏసు,

ముగ్గురు గొట్లగట్టు గ్రామం,

కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు గల దావా ప్రొంసరీ నోట్ల పరిహార మును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి మీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా 1నుండి 3వ ప్రతివాదులు అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ :09-01-2025 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం 10:30 ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడని తెలుసు కొనవలయును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ:09-01-2025 ఇట్లు

తాటికొండ రామ మోహన్‌రావు,

వాది తరుపు అడ్వకేట్,

పొదిలి, ప్రకాశం జిల్లా.

సెల్ : 9885636729.

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA 642/2024 in OS 77/2020

(IA 643/2024 in OS 77/2020

IA 644/2024 in OS 77/2020

IA 645/2024 in IA 325/2020 in OS 77/2020

IA 646/2024 in IA 325/2020 in OS 77/2020

IA 647/2024 in IA 325/2020 in OS 77/2020)

షేక్ రజియా చనిపోతే ఆమె వారసులు షేక్ నౌషద్ పగైరాలు ..పిటిషనర్లు /వాదులు

వర్సస్

ఇరినేని వెంకటయ్య పగైరాలు .. రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,

1 నుండి 4 రెస్పాండెంట్స్ ప్రతివాదుల చిరునామా

1. ఇరినేని వెంకటయ్య, తండ్రి లింగయ్య
2. ఇరినేని చెన్నయ్య, తండ్రి లింగయ్య
3. ఇరినేని వెంకట రమణ అలియాస్ రమణ, తండ్రి లింగయ్య,
4. ఇరినేని శ్రీనివాసులు, తండ్రి లింగయ్య,

రెస్పాండెంట్స్ 1నుండి 4 గురి నివాసం (సాకిన్) గలిజేరుగుళ్ళ గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్ లోని పిటిషనరు/వాది షేక్ రజియా చనిపోతే (1వ వాది) ఆమె వారసులుగా 2 నుండి 4 వాదులుగా మమ్ములను చేర్చగోరుతూ వారసుల పిటిషన్ దాఖలు చేయుటలో ఆలస్యంను మన్నించగోరుచూ పిటిషన్ దాఖలు చేసినందున మరియు వారసుల పిటిషన్ దాఖలు చేయుటలో జరిగిన 1142 రోజుల ఆలస్యం ను మన్నించగోరుతూ పిటిషన్ దాఖలు చేసినందున సదరు పిటిషన్ లో మీరు పైకోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 31-12-2024 వ తేదిన యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారాగాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షముందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు ఇట్లు

వాయిదా తేదీ: 09-12-2024

శ్రీ డి.సిద్దయ్య,

వాదుల తరుపు అడ్వకేట్,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్

సెల్ నెం. 8897214930

గ్రామ పంచాయతి కార్యాలయము, అలవలపాడు

బహిరంగ వేలము నోటీసు

ఆర్.సి.నెం. 6/2024 **తేది:09-12-2024**

బాపట్ల జిల్లా జె.పంగులూరు మండలము అలవలపాడు గ్రామ పంచాయతీకి చెందిన 195.24ఎకరాల విస్తీర్ణం కలిగిన యం.ఐ ట్యాంక్ లో చేపలు వేసి పెంచి పటుకొను హక్కును 1434వ ఫసలికి అనగా 01.07.2024 నుండి 30.06.2025 వరకు అనగా ఒక సంవత్సరమునకు పంచాయతి కార్యాలయము అలవలపాడు వద్ద శ్రీయుత జిల్లా పంచాయతి అధికారి చీరాల వారి సమక్షంలో లేదా వారి అనుమతి పొందిన వారి సమక్షములో 11.12.2024 మధ్యాహ్నం 2-00 గంటలకు బహిరంగ వేలము జరుపబడును.ఆసక్తి దారులు పాల్గొనవచ్చును.టెండరు ధరావతుగా రూ.1,50,000 లు పంచాయతి కార్యదర్శి గారికి యిచ్చి నమోదు చేయించుకుని బహిరంగవేలములో పాల్గొనవచ్చును . ఇతర వివరములు,షరతులు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

యల్.సునీత **సం// షేక్ నజీరూన్**

పంచాయతి కార్యదర్శి , **గ్రామ పంచాయతి సర్పంచ్.**

అలవలపాడు,జె.పంగులూరు(మండలము) **అలవలపాడు**

సెల్-9490112252

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

వైసీపీ శ్రేణులకు 'కారుమూరి' భరోసా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని వైసీపీ శ్రేణులు అధైర్య పడొద్దు. మీకు అండగా ఉంటామని వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్, మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని వైష్ణవి గార్డెన్స్‌లో నియోజకవర్గ స్థాయి వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి నేతలు ఎన్నికల్లో గెలిచేందుకు అమలు కాని హామీలను చెప్పి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చారని అన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగుతుందని పేర్కొన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దమ్ము, ధైర్యం ఉన్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. రానున్నది జగనన్న పాలనే అని అన్నారు. వైసీపీ పార్లమెంట్ అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ అందరం కలిసి కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక, నిరంకుశ పాలనను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇంకా జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ భావోద్వేగంగా మాట్లాడి కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని నింపారు. 2029లో జగనన్న తిరిగి అధికారంలోకి వస్తారని పేర్కొన్నారు. ముందుగా క్రేన్ సహాయంతో నాయకులకు, వైఎస్ఆర్ విగ్రహానికి భారీ గజమాలను వేశారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సింగారెడ్డి పోలిరెడ్డి, గంటా వెంకట రమణారెడ్డి, జడ్పిటిసిలు చేదూరి విజయభాస్కర్, ఏరువ చలమారెడ్డి, ఎంపిపిలు దొంతా కిరణ్ గౌడ్, గుమ్మా పద్మజా యల్లేష్‌లతో పాటు ఐదు మండలాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కారుమూరి నాగేశ్వరరావు


పొలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

వ్యవసాయ అధికారుల క్షేత్ర పరిశీలన

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండలంలోని గొబ్బూరు, దేవరాజుగట్టు రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు వారు సాగు చేసే పంటలపై జిల్లా వనరుల కేంద్రం, ప్రకాశం జిల్లా, రైతులు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సోమవారం క్షేత్ర పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శనగ, కంది, మిరప, జొన్న, వరిగ పంటలను సందర్శించి ప్రస్తుత వాతావరణానికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిడి ఆత్మ ఎం సుబ్రహ్మణ్యేశ్వరరావు, కెవికె శాస్త్రవేత్త జి రమేష్, వ్యవసాయశాఖ అధికారులు ఏ శైలజారాణి, వివి శేషమ్మ, కె బుజ్జిబాయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం సునీల్‌నాయక్, వి సౌజన్య, గ్రామ వ్యవసాయ సహాయకులు జె చిన్న, పి విజయలక్ష్మి పాల్గొన్నారు.

పెళ్లి చేసుకుంటానని తల్లిని చేశాడు..

జిల్లా ఎస్‌పికి యువతి ఫిర్యాదు

ప్రజాశక్తి-బాపట్ల


పసిబిడ్డతో బాధితురాలు ఉమాదేవి

పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ యువతిని తల్లిని చేసి తనకు సంబంధం లేదని, పుట్టిన ఆడ శిశువుకు డిఎన్ఏ పరీక్షలు కోరుతున్న ప్రబుద్ధుడిపై సోమవారం జిల్లా ఎస్పీకి భట్టిప్రోలుకు చెందిన గోగు ఉమాదేవి అనే యువతి ఫిర్యాదు చేసింది. ఉమాదేవి తమ తల్లితో కలిసి ఎస్‌పికి అర్జీ సమర్పించిన అనంతరం తెలిపిన వివరాల ప్రకారం.. మాయమాటలు చెప్పి తనను లోబర్చుకుని పెళ్లి చేసుకుంటానని నమ్మించి భట్టిప్రోలుకు చెందిన పిల్లి కార్తీక్ అనే యువకుడు తమను మోసం చేశాడని తెలిపింది. కార్తీక్ తల్లి మాటలు విని తమకు అన్యాయం చేస్తున్నాడని వాపోయింది. ఇప్పుడు పెళ్లి చేసుకుంటే పుట్టిన బిడ్డకు డిఎన్ఏ పరీక్షలు చేయించమని ఒత్తిడి చేస్తున్నాడని తెలిపింది. గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని ఉమాదేవి వాపోయింది. కార్తీక్, అతని తల్లితో తమకు ప్రాణహాని ఉందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఉమాదేవి తెలిపింది.

వైసీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం

ప్రజాశక్తి -గిద్దలూరు


గజమాలతో నాయకులను సత్కరిస్తున్న కార్యకర్తలు

నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా వైసిపి అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు. రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడు తూ ఓటర్లతో గెలిచాం కానీ ఈవిఎంలతో ఓడామని అన్నారు. సూపర్ సిక్స్‌తో అధికారం లోకి వచ్చిన కూటమి ఆ తర్వాత హామీలు మరచి ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని అన్నారు. వైసిపి గెలిచినా, ఓడినా ప్రజల పక్షాన వుండి ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు. అలాగే నియోజకవర్గంలో జరిగే దుర్మార్గాలను ప్రతి ఒక్కరికీ వివరించే ప్రయత్నం ప్రతి వైసిపి కార్యకర్త చేయాలని అన్నారు. ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ హర్యానా, మహారాష్ట్రలలో కూడా ఆంధ్ర మాదిరే ఈవీఎంలపైన ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దని త్వరలో ఎంపీపీ, జడ్పీటీసీలతో కూడా మాజీ సీఎం జగన్ సమావేశం అవుతా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మాజీ ఎంపీపీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని విశ్రాంత పూజారి మృతి

ప్రజాశక్తి-అద్దంకి

లారీ ఢీకొన్న ఘటనలో విశ్రాంత పూజారి మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం పట్టణంలోని పోతురాజు గండి వద్ద నామ్ రోడ్డులో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ విశ్రాంత పూజారి శ్రీరామ చంద్రమూర్తి సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై రామ్‌నగర్‌లోని తన సొంత నివాసానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో తన ద్విచక్ర వాహనంపై సింగరకొండకు వెళుతున్న క్రమంలో పట్టణంలోని పోతురాజు గండి వద్ద వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొన్నది. ఈ ఘటనలో శ్రీరామ చంద్రమూర్తి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి శ్రీరామ చంద్రమూర్తి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన ఘటనపై కేసు నమోదు చేశారు.

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి-పొన్నలూరు


యువతి మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

పొన్నలూరు మండలం చెన్నుపాడు గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన గుత్తి మౌనిక(22) సోమవారం ఉదయం తన ఇంటిలో సీలింగ్ ఫ్యాన్‌కు తన మెడకు చీరతో ఉరివేసుకొని చనిపోయినట్లు తన తండ్రి అయిన అంజయ్య పొన్నలూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడమైనది. మౌనిక ఒక సంవత్సరం క్రితం తన తల్లి మరణించినప్పటి నుంచి ఒంటరిగా ఉంటూ మానసికంగా కృంగిపోతుండేదని, ఇటీవల తనకు కలిగిన అనారోగ్యం నిమిత్తం తనలో తాను బాధపడుతూ ఎవరికీ చెప్పుకోలేక తన ఇంటి గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తండ్రి అంజయ్య పొన్నలూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



దీనిపై పొన్నలూరు ఎస్ఐ కె అనూక్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు.

అక్రమంగా మద్యం కలిగి ఉన్న మహిళ అరెస్ట్

ప్రజాశక్తి-వేటపాలెం: మండలంలో సోమవారం చీరాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో దేశాయిపేట పంచాయతీ నవజ్యోతి యానాది సంగంకు చెందిన మహిళ స్థానిక రైల్వే గేటు వద్ద అక్రమ మద్యం కలిగి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తక్షణం ఆమెను అదుపులోకి తీసుకొని విచారించారు. ఆమె వద్ద మొత్తం 12 మద్యం బాటిల్స్ ఉన్నాయి. ఎక్సైజ్ చట్ట ప్రకారం మద్యం బాటిళ్లు కలిగి ఉండటం, రవాణా చేయటం, అమ్మడం నేరమని తెలిపి ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

బైకును ఢీకొన్న లారీ

నాలుగేళ్ల చిన్నారి మృతి • మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మద్దిపాడు: లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా నాలుగేళ్ల చిన్నారి మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మండల పరిధిలోని సీతారాంపురం కొష్టాలు సెంటర్ వద్ద సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. క్రాంతి ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన లారీ ఒంగోలు నుంచి విజయవాడకు వెళుతుండగా మార్గమధ్యంలో సీతారాంపురం కొష్టాలు సెంటర్ వద్దకు వచ్చి బైకును ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న నాగులు అనే వ్యక్తి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. బైకు లారీ రెండు చక్రాల మధ్య ఇరుక్కుపోయి ఈడ్చుకెళ్లుతుండగా మధ్యలో రోడ్డు దాటుతున్న రేష్వంత్(4), రామాంజనేయులు అనే అబ్బాయి బాబాయ్‌లను ఢీకొట్టడంతో చిన్నారి పక్కన పడిపోగా రామాంజనేయులును లారీ ఈడ్చుకెళ్లుతుండగా హైవే పోలీసులు లారీని వెంబడించి ఆపారు. వీరిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చిన్నారి రేష్వంత్ మృతి చెందాడు. రేష్వంత్, రామాంజనేయులు స్వగ్రామం సీతారాంపురం కాగా బైక్ పైనుంచి కింద పడిన నాగులు స్వగ్రామం మారెళ్లగుంటపాలెం గ్రామం. డ్రైవర్ తాగిన మత్తులో నిర్లక్ష్యంగా నడపడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-టంగుటూరు



టంగుటూరు నార్త్ బైపాస్ వద్ద ఎన్‌హెచ్-16 పక్కన సుమారు 30 నుంచి 40 సంవత్సరాల వయసు గల ఒక వ్యక్తి చనిపోయి ఉండడం గుర్తించామని టంగుటూరు ఎస్ఐ వి నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఆ వ్యక్తికి బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు 30 సైజు, షర్టు కలరు కృష్ణ బులుగు రంగులో ఉన్న కలర్ షర్టు అయి ఉండి షర్టు కాలర్ పైన టాన్ టాక్స్ టైలర్స్, చిలకలూరిపేట, కెవి వెంకటేశ్వర్లు అని రాసి ఉంది. కాబట్టి ఆ వ్యక్తి వివరాలు తెలిసినవారు టంగుటూరు ఎస్ఐ, సింగరాయకొండ సీఐ, ఒంగోలు డిఎస్‌పికి సమాచారం తెలపాలని కోరారు. ఎస్ఐ ఫోన్ నెంబరు 9121102137, సిఐ నెంబరు, 9121102135, ఎస్‌డిపివో, ఒంగోలు నెంబరు 9121102120.

జార్జి ఇంజనీరింగ్ కాలేజీకి 'నాక్ ఏ' గుర్తింపు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం జార్జి ఇంజనీరింగ్ కళాశాలకు 'నాక్ ఏ' (నేషనల్ అసెస్మెంట్, అక్రిడిటేషన్ కౌన్సిల్) గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై ఈశ్వరరావు అధ్యక్షతన సోమవారం సాయంత్రం కాలేజీలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ అదిమూలపు సురేష్ మాట్లాడుతూ వెనుకబడిన మార్కాపురం ప్రాంతంలో సాంకేతిక విద్యను పేద విద్యార్థులకు అందించాలన్న గొప్ప ఆశయంతో ఈ ఇంజనీరింగ్ కళాశాలను 1996లో ప్రారంభించినట్లు తెలిపారు. నేడు తమ కళాశాలకు వచ్చిన నాక్ ఏ గ్రేడ్ గుర్తింపు ఐదు సంవత్సరాల పాటు అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రాజబాబు, ఐక్యు ఏ సి కో-ఆర్డినేటర్ డాక్టర్ సయ్యద్ కాశిం, డీన్ ఎం మస్తానయ్య, హెచ్ఓడి ఫిజిక్స్ విభాగం డాక్టర్ కె డానియల్‌తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్‌దారులపై అధికారుల సర్వే

ప్రజాశక్తి-సంతనూతలపాడు

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని చిలకపాడు గ్రామ సచివాలయం పరిధిలో సోమవారం పెన్షన్‌దారులను సర్వే చేశారు. పక్క మండలాల నుంచి నలుగురు ఎంపీడీఓలు, అయిదుగురు ఈఓఆర్డీలు, ఒక ఏఓ వారి అసిస్టెంట్లతో 10 బృందాలుగా ఏర్పడి గ్రామంలో పెన్షన్ లబ్ధిదారులను సర్వే చేశారు. గ్రామంలో 397 మంది పెన్షన్‌దారులుండగా సాయంత్రం 5 గంటల వరకు 94 శాతం సర్వే పూర్తయింది. ఇంకా 22 మంది మాత్రమే మిగిలిఉన్నారు.

ప్రజాహక్కుల దినోత్సవం నిర్వహించాలి

ప్రజాశక్తి-రాచర్ల: రాచర్ల మండలంలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, దళిత సంఘ ప్రతినిధులు, వెనుకబడిన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల దళిత వాడల్లో ప్రజా హక్కుల దినోత్సవం నిర్వహించాలని పలువురు దళిత నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం రాచర్ల మండల తహశీల్దార్ ఎల్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి చిట్టెం ఆరోగ్యం, అనోజిరావు, ప్రేమ్‌కుమార్, ఏలియా, వెంకటరంగయ్య పాల్గొన్నారు.



పింఛను దారురాలితో మాట్లాడుతున్న అధికారులు

పింఛన్లు పరిశీలన

ప్రజాశక్తి -యద్దనపూడి

మండల పరిధిలోని పూనూరు-2 గ్రామ సచివాలయ పరిధిలోని వికలాంగులు, వితంతవులు, వృద్ధాప్య, ఒంటరి మహిళలు, డప్పు కళాకారుల పింఛన్ల అధికారులు సోమవారం పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల ఆధార్ కార్డు, వితంతు పింఛను అయితే డెత్ సర్టిఫికెట్, ఒంటరి మహిళ పింఛను అయితే తహశీల్దారు ఇచ్చిన ధ్రువీకరణ పత్రం, వికలాంగ పింఛను అయితే సదరం సర్టిఫికెట్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ పద్మ, ఎంపిడిఒ జావేద్, మార్టూరు ఎంపిడిఒ జి. శ్రీనివాసరావు ఇంకొల్లు ఎంపిడిఒ ప్రద్యుమ్నా, పర్చూరు ఎంపిడిఒ సింగయ్య, వివిధ మండలాల పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, పూర్ణచంద్రరావు, కిరణ్ కుమార్, హరిప్రసాద్, రామాంజనేయులు, నారాయణ, మల్లికార్జున రావు, రాంబాబు, వి.శ్రీనివాసరావు, పూనూరు విఆర్ఎ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

ప్రజాశక్తి-పర్చూరు

మండల పరిధిలోని ఉప్పుటూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజిత దంత వైద్యశాల వైద్యుడు డాక్టర్ ముువ్వా సురేష బాబు ఆధ్వర్యంలో దంత పరీక్షలు నిర్వహించారు. 145 మందికి విద్యార్థులు దంత పరీక్షలు నిర్వహించారు. అందులో 70 మందికి దంతాలలో సమస్య ఉన్నట్లు గుర్తించారు. అనంతరం విద్యార్థులకు రూ.7 వేల విలువైన పేస్ట్, బ్రష్‌లు, బిస్కెట్లు క్లబ్ అధ్యక్షుడు తోకల కష్ణమోహన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, సభ్యులు నాగబైరు శ్రీనివాసరావు, కొల్లా సుబ్బారావు ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. వసుంధర దేవి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను పరిష్కరించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆర్‌డిఒ రామలక్ష్మి సూచించారు. ఆర్‌డిఒ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు అర్జీలు వచ్చాయి. పట్టణంలోని 23వ వార్డుకు చెందిన తోట శివకుమారి, దేవిశెట్టి శివ నాగిని తమకు ఇసుకపల్లి గ్రామపంచాయతీలో నివేసిన స్థలాలు మంజూరు చేశారని, పట్టాలు ఇవ్వలేదని అర్జీలు అందజేశారు. 16వ వార్డుకు చెందిన శ్యామల తన ఇంటి స్థలం ఆక్రమణ గురించి అందజేశారు. వేమూరుకు చెందిన విశ్వనాథ్ తనకు అడవుల దీవి గ్రామంలో భూమి ఉన్నదని దాన్ని అసెండ్ చేయాలని కోరుతూ అర్జీ అందజేశాడు. చావలి గ్రామానికి చెందిన రెడ్డయ్య వేమూరు మండలంలో తనకు భూమిని ఉందని దాన్ని అసెండ్ చేయాలనిఅర్జీ అందజేశారు. అర్జీలను పరిశీలించి సమస్యలను పరిష్కరిం చాలని సంబంధిత అధికారులను ఆర్‌డిఒ ఆదేశించారు.

భోజనం ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి- సంతమాగులూరు

ప్రధానమంత్రి సురక్ష మాతయోజన పథకంలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు సోమవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యపరీక్షల కోసం వచ్చిన గర్భిణులు, వారికి సహాకులుగా వచ్చిన వారికి గురిజేపల్లి గ్రామానికి చెందిన సీయోను అపోస్తలిక్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు పాస్టర్ అబ్రహం ఆధ్వర్యంలో భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిర్మల్ కుమార్, టిడిపి నాయకులు వేముల లక్ష్మయ్య, పెరుమాళ్ళ శ్రీనివాసరావు, ముడుమాల దినేష్ పాల్గొన్నారు.

వైద్యశాలలో వసతులు కల్పించాలి

- మందులు అందుబాటులో ఉంచాలి

- సిపిఎం బృందం

ప్రజాశక్తి-మేదరమెట్ల

మేదరమెట్లలోని ప్రాథమిక వైద్యశాలను సిపిఎం బృందం సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యశాలలోని సదుపాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ వైద్యశాలలో రోగులకు అవసరైన సదుపాయాలు లేవని తెలిపారు. హైవే ప్రక్కనే ఉన్న వైద్యశాలలో ఎమర్జెన్సీ చికిత్స అందించటానికి ఓ గది ఏర్పాటు చేశారని, అందులో ఒక పరికరం కూడా లేదని తెలిపారు. కనీసం టేబుల్స్, లైట్లు లేవన్నారు. ఆపరేషన్ థియేటర్ లోనికి వెళితే భరించలేని దుర్గంధం వెదజల్లుతున్నట్లు తెలిపారు. మందులు కూడా సరిపడ్డా లేవన్నారు. వైద్యశాలలో ప్రతి రోజూ 90 ఒపిలు నమోదు అవుతున్నట్లు తెలిపారు. ఒకే ఒకే వైద్యుడు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ప్రమాదానికి గురై ఇక్కడకు తీసుకొస్తే ప్రథమ చికిత్స చేయడానికి కూడా సరియైన పరికరాలు లేవన్నారు.



వైద్యశాలలో వసతులను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

వైద్యశాలలో అంటెండర్, స్వీపర్ లేరన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చుపెట్టి 24 గంటలు వైద్యం అందిస్తామని ఈ వైద్యశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ వైద్యశాలలో అన్ని వసతులు కల్పించాలన్నారు. అన్ని రకాల మందులు అందు బాటులో ఉండేలా చూడాలని వారు కోరారు. వైద్యశాలను సందర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఆంజనేయులు, వై. రవీంద్ర బాబు ,ఎం. సత్యమూర్తి, బొంతు దశరథ. జగన్నాథం యోహాన్, బాబూరావు, వైకుంతం, జయమ్మ తదితరులు ఉన్నారు.



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

ముగిసిన ఆటల పోటీలు

ప్రజాశక్తి-వేటపాలెం

ఆల్ ఇండియా స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గతమూడు రోజులుగా నిర్వహిస్తున్న నేషనల్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్- 2024 పోటీలు సోమవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా శ్రీ వివేక హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అంద జేశారు. ఈ సందర్భంగా ఎఎస్ఎఫ్ నేషనల్ సెక్రటరీ మాలిక్ మాట్లాడుతూ ఈనెల 7,8,9 తేదీల్లో నిర్వహించిన ఆటల పోటీలు ఉత్సాహంగా సాగినట్లు తెలిపారు. గేమ్స్ ఆర్గనైజర్ కావూరు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖోఖో, క్రికెట్ పోటీల్లో తెలంగాణ విద్యార్థులు మొదటి బహుమతిని సాధించినట్లు తెలిపారు. వాలీబాల్ పోటీల్లో చీరాల విజ్ఞాన భారతి విద్యార్థులు, కబడ్డీ పోటీల్లో వేటపాలెం శ్రీ వివేక హై స్కూల్ విద్యార్థులు, కరాటే పోటీల్లో మదర్ థెరిసా హైస్కూల్ విద్యార్థులు, కరాటే జూనియర్స్ విభాగంలో ఉప్పుకుండూరు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు, నాంచాక విభాగంలో శ్రీవివేక హైస్కూల్ విద్యార్థి బంగారు పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేక హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వలేటి రాజశేఖర్, కరాటే మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కందిమళ్ల రామకోటేశ్వరరావు

పంటలు నష్టపోయిన..

రైతులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - మార్టూరు

ఇటీవల తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందిమళ్ళ రామ కోటేశ్వరావు డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం మండల కమిటీ సమావేశం జె.మోహన్ రావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకోటేశ్వరావు మాట్లాడుతూ మినుము, వైట్ బర్లీ పొగాకు పంట సాగు చేసిన రైతులు వర్షాల కారణంగా నష్టపోయినట్లు తెలిపారు. మిరప, శనగ, పత్తి పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన చెందారు. రైతుల భూ సమస్యలను రెవెన్యూ సదస్సులో పరిష్కరించాలన్నారు. రైతులకు అవసరమైన యూరియా ఎరువులను సకాలంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు, రైతు సంఘం నాయకులు వీరవల్లి కష్ణమూర్తి, శేషాద్రి, సాంబయ్య, సదాశివరావు, ఎనికపాటి రాంబాబు, బోడెంపూడి సూరిబాబు పాల్గొన్నారు.

వాస్తవాలు తెలుసుకోని మాట్లాడాలి

- వచ్చే జూన్ నాటికి అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి

- బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

ప్రజాశక్తి-బాపట్ల

తెలిస్తే మాట్లాడాలని, తెలియకపోతే తెలుసుకొని మాట్లాడాలని, బాపట్ల మున్సిపల్ హైస్కూల్ అభివద్ధిపై తెలిసితెలియని మాటలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం గతంలో టిడిపి హయాంలోనే ప్రారంభించినట్లు తెలిపారు. అయితే నాడు -నేడు పథకం ద్వారా అదనపు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

తరగతి గదులను అభివృద్ధి చేశామని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి చెప్పడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని తామే ప్రారంభించామని, మళ్లీ తామే ప్రారంభోత్సవం చేస్తామని ఆయన తెలిపారు. ఇందులో ఎలాంటి సందేహం లేదని తెలిపారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం అదనపు గదుల కోసం రూ.40 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదని తెలిపారు. 2014-19 సంత్సరాల మధ్యలో నిర్మించిన ఈ భనాలను వైసిపి ప్రభుత్వం విస్మరించిందని పేర్కొన్నారు. దీంతో మళ్లీ తమ ప్రభుత్వమే పూర్తి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ భవనాలను సిద్ధం చేస్తామని తెలిపారు. ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బాపట్ల అభివద్ధికి ఎలాంటి భరోసా ఇవ్వలేదని కోన రఘుపతి అంటున్నారన్నారు. అది విద్యా వ్యవస్థను బలోపేతం చేసే కార్యక్రమని తెలిపారు. బాపట్ల అభివద్ధి కోసం, మెడికల్ కళాశాల అవశ్యకతతో పాటు 35 అంశాలతో కూడిన వివిధ శాఖల వివరణలతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు తాను వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గోలపల శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు చుండూరుపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న పోలీసులు

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రోడ్లపై వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించచేది లేదని యర్రగొండపాలెం సిఐ సిహెచ్ ప్రభాకరరావు హెచ్చరించారు. సోమవారం యర్రగొండపాలెం సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల ఎస్ఐలతో కలిసి యర్రగొండపాలెం పట్టణంలో ట్రాఫిక్‌పై ప్రజలకు అవగాహన కలిగిస్తూ రోడ్లపై వాహనాలు నిలిపే వారిపై చర్యలు చేపట్టారు. ప్రధాన రోడ్లకు ఇరువైపులా ఉన్న వ్యాపారుల అక్రమణలను తొలగించారు. ఎవరైనా రోడ్లపై వాహనాలు నిలిపినా, నెంబర్ ప్లేట్లు, లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్లు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు, పెద్దారవీడు, పెద్దదోర్నాల మండలాల ఎస్ఐలు పి చౌడయ్య, సంపత్ కుమార్, అనిల్, మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించండి

వైద్యులకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సూచన

ప్రజాశక్తి-గిద్దలూరు / గిద్దలూరు రూరల్

గిద్దలూరు ఏరియా వైద్యశాలలో వైద్యులు పేషెంట్లకు మంచి సేవలందించి ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి వైద్యులకు పిలుపునిచ్చారు. సోమవారం గిద్దలూరు ఏరియా వైద్యశాలలో వైద్యశాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్యశాల నూతన భవనాల నిర్మాణంపై సంబంధిత ఏపిఎంఐడిసి ఇంజనీర్ల వైఖరి పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి భవన నిర్మాణాలకు మేఘా సంస్థ అనర్హులన్నారు. భవన నిర్మాణ గుత్తేదారు మేఘ సంస్థ ప్రణాళికలకు విరుద్ధంగా చాలా నాణ్యత లోపంగా భవనాలు నిర్మించటం పట్ల ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. గత టిడిపి ప్రభుత్వ తాను ఎమ్మెల్యే హయాంలో 40 పడకలుగా ఉన్న గిద్దలూరు ఏరియా వైద్యశాలను వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి నిధులు మంజూరు చేయించగా, వైసిపి ప్రభుత్వం తిరిగి 40 పడకల ఆసుపత్రిగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల ప్రభుత్వం నిధులు కాజేసి నాసిరకంగా భవనాలు నిర్మించటం పట్ల ఏపీఎంఐడిసి చీఫ్ ఇంజనీర్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. గిద్దలూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాలను సందర్శించాలని సిఈని కోరారు. సిఈ స్పందిస్తూ ఈ నెల 12వ తేదీ గురువారం గిద్దలూరు వైద్యశాల భవనాల పరిశీలనకు వస్తానని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ నెల 31 లోగా ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు చేయాలని మేఘ ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ షేక్ ఆదాం, ఆర్ఎంఓ కడప రమణారెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, డాక్టర్ సుధాకర్, శ్రీకాంత్, వైద్య సిబ్బంది, ఏపీఎంఐడిసి ఇంజనీర్లు, మేఘు కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

కంభం రూరల్: ప్రభుత్వ వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సూచించారు. సోమవారం మధ్యాహ్నం కంభం ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యశాలలో ప్రజలకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. వైద్యం పొందుతున్న ప్రజలతో మాట్లాడి వైద్యశాలలో అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వైద్యం అందించే విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.



ఇసుక స్టాక్ యార్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందుల

ఇసుక స్టాక్ యార్డు ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని బైపాస్ రోడ్‌లో ఉన్న బోడపాడు జంక్షన్ వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇసుక నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఇసుక స్టాక్ యార్డ్‌ను శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఇక్కడ ప్రభుత్వం నిర్ణయించిన టన్ను ఇసుక ధర రూ.1280కే లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు గత నెల 25వ తేదీ నుంచి నేషనల్ జండర్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా సోమవారం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో బాలికా విద్య, బాలికా పరిరక్షణ అనే అంశాలపై కళాశాలలో రంగోలి పోటీలు నిర్వహించారు. కళాశాలలోని విద్యార్థులు పాల్గొని సేవ్ గర్ల్ అనే నినాదంపై ముగ్గులు వేశారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని రాజేశ్వరి, అస్మా, ఈదమ్మ, ద్వితీయ బహుమతిని ఖాసిం, వంశీ, తృతీయ బహుమతిని కృష్ణవేణి, బ్రహ్మేశ్వరి కైవసం చేసుకున్నారు. విజేతలకు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పి ప్రదీప్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండారెడ్డికి వైసిపి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-మార్కాపురం



కొండారెడ్డిని పరామర్శిస్తున్న నేతలు

మార్కాపురం మాజీ శాసనసభ్యులు కెపి కొండారెడ్డిని పలువురు వైసిపి నాయకులు సోమవారం పరామర్శించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కంభం మాజీ శాసనసభ్యులు శ్రీనివాసరెడ్డి పరామర్శించారు.

హోరాహోరీగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు ప్రాంగణంలో ఎన్నారై డాక్టర్ సూదనగుంట రాఘవేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సూదనగుంట ఫౌండేషన్ నిర్వాహకులు సూదనగుంట కృష్ణమూర్తి పర్యవేక్షణలో సూదనగుంట కోటయ్య చౌదరి అండ్ ఆదిలక్ష్మి మెమోరియల్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 71వ రాష్ట్ర స్థాయి పురుషుల మహిళల కబడ్డీ పోటీలు గత మూడు రోజుల నుంచి హోరాహోరీగా జరుగుతున్నాయి. సోమవారం పురుషుల విభాగంలో విజయనగరం-శ్రీకాకుళం, కృష్ణా-విశాఖపట్నం, గుంటూరు-వెస్ట్ గోదావరి, ప్రకాశం-నెల్లూరు జిల్లాల జట్లు తలపడ్డాయి. మహిళల విభాగంలో గుంటూరు-కర్నూలు, విజయనగరం-చిత్తూరు జిల్లాలు తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కబడ్డీ కోచ్ ఖాదర్‌బాషాను శాలువా కప్పి బొకే అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ క్రీడలను కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వై శ్రీకాంత్, కబడ్డీ జాతీయ క్రీడాకారుడు, హైదరాబాద్ డీఎస్పీ అన్ను వేణుగోపాల్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ మందాడి వెంకటేశ్వర్లు, సూదనగుంట వేణుబాబు, పి నారాయణస్వామి చౌదరి, ముప్పరాజు శ్రీనివాసరావు, బొడ్డు శంకర్ తదితరులు పర్యవేక్షించారు.



పురుషుల విభాగంలో తలపడుతున్న విజయనగరం-శ్రీకాకుళం జట్లు

శ్రీనివాసరావు సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రిపాలెం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కొల్లిబోయిన శ్రీనివాసరావు బదిలీపై జరుగుమల్లి మండలానికి వెళ్తున్న నేపథ్యంలో సోమవారం పాఠశాల సిబ్బంది, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆయన్ను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై శ్రీనివాసరావు పాఠశాల విషయాలలో అన్నింటిలో ముందుంటూ ఎప్పటికప్పుడు పని విషయంలో నిరంతర శ్రామికునిగా సేవలు అందించారని కొనియాడారు. సన్మాన గ్రహీత శ్రీనివాసరావు మాట్లాడుతూ విధి నిర్వహణ ప్రతి ఒక్కరికీ ప్రథమ కర్తవ్యంగా ఉండాలన్నారు. తనకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వీరభద్రాపురం కాంప్లెక్స్ జనరల్ సెక్రటరీ జిలానీబాషా, కాంప్లెక్స్ సిఆర్ఎంటీ జివిఎల్ఎఉస్ మూర్తి, ఉపాధ్యాయులు చెన్నకేశవరావు, నాగజ్యోతి, శాంతి, లక్ష్మీ కృప, శ్రీనివాసరావు, యల్లయ్య, ఎం శ్రీకాంత్, హనుమానాయక్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాసరావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వేగంగా సిమెంటు రహదారుల నిర్మాణం

పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-మార్కాపురం



జి శ్రీనివాసులు, ఇఇ

పంచాయతీరాజ్ శాఖ మార్కాపురం డివిజన్ పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లో సిమెంటు రహదారుల నిర్మాణంలో వేగం పుంజుకుంది. డివిజన్‌లోని మార్కాపురం, యర్ర గొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లోని 15 మండలాల్లో ఈ పనులు జరుగుతున్నాయి. ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి శ్రీనివాసులు తనను కలిసిన ప్రజాశక్తితో మాట్లాడారు. డివిజన్‌లో మొత్తం 319 పనులు మంజూరు కాగా అందులో నాలుగు పనులు ఈపాటికే పూర్తయ్యాయని తెలిపారు. 315 పనులు నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. 71 కిలోమీటర్ల మేర సిమెంటు రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. అందుకోసం రూ.5.88 కోట్లు నిధులు మంజూరయినట్లు చెప్పారు. నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ఇబ్బంది లేకుండా సకాలంలో బిల్లుల చెల్లింపు జరుగుతోందన్నారు. సిమెంటు రహదారి పూర్తి కాగానే బిల్లుల చెల్లింపు వారం పది రోజుల్లో జరిగిపోతోందని చెప్పారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వీటితో పాటు ఒక్కో నియోజకవర్గానికి మరో రూ.5 కోట్ల మేర సిమెంటు రహదారుల అభివృద్ధి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు చెప్పారు. యర్రగొండపాలెం నియోజకవర్గానికి ఈపాటికే రూ.5 కోట్లు మంజూరయినట్లు తెలిపారు. మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లో కూడా ఒక్కో నియోజకవర్గానికి రూ.5 కోట్ల చొప్పున త్వరలో మంజూరవుతాయన్నారు. ఈ నిధులతో 500 జనాభా కలిగిన ఎస్సీ కాలనీల్లో సిమెంటు రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



కంది పంటను పరిశీలిస్తున్న అధికారులు

జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆర్‌కెవివై ఆర్‌ఎఫ్‌ఎఆర్ పథకం 2024-25 కింద సామర్థ్య మెరుగుదల, రబీ పంటలలో చేపట్టవల సిన మేలైన యాజమాన్య పద్ధతులపై యర్రగొండ పాలెంలోని రైతు సేవా కేంద్రంలో సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మా డిపిడిఎం సుబ్రమణ్యేశ్వరరావు భూసార పరీక్షా ఫలితాలను రైతులకు తెలియజేశారు. నేల ఆరోగ్యం, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచి నేలలో సేంద్రియ కర్బన శాతాన్ని పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త రామ్మోహన్, కృషి విజ్ఞాన కేంద్రం దర్శి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి రమేష్, ఎస్ఎంఎస్ డాక్టర్ టి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు జె వెంకట్రావు మాట్లాడారు. పొలంబడి కార్యక్రమంలో పాటించవలసిన విధివిధానాలు వివరించారు. ముందుగా సాగులో ఉన్న కంది తదితర పంటలను పరిశీలించారు. రైతులకు తగు సూచనలు చేశారు. ఇంకా జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారులు ఎ శైలజారాణి, వివి శేషమ్మ, యర్రగొండపాలెం సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికే సదస్సులు

ప్రజాశక్తి-కంభం రూరల్

రైతుల సమస్యల పరిష్కారానికే 'మీ భూమి-మీ హక్కు' రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం కంభం మండలం, లక్ష్మీకోట గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రైతాంగం అనేక ఇబ్బందులకు గురైందని, మోటార్లకు మీటర్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి రైతు వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి రైతులను నయవంచన చేసిందన్నారు. నాడు ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీల్లో భాగంగా సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసిందని, మోటార్లకు మీటర్లు బిగించే ప్రక్రియకు స్వస్తి చెప్పామని అన్నారు. ఎన్‌డిఏ రైతుల సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వమని, గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశామని, ప్రతి రైతు తమ సమస్యను అర్జీ రూపంలో తెలియచేస్తే, వాటిని నిర్ణీత సమయంలో అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. అనంతరం రైతులు ఇచ్చిన అర్జీలను తీసుకొని వాటిని త్వరితగతిన పరిష్కారం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, మండల తహశీల్దార్ ఏ కిరణ్, మండల అధికారులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న ఎఒ బి ప్రసాదరావు

పంటల బీమాపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - తాళ్ళూరు

మండలంలోని తాళ్ళూరు, కొర్రపాటవారిపాలెం, విఠాలపురం గ్రామాల్లోని రైతులకు భీమా పథకంపై వ్యవసాయ శాఖ అధికారి బి ప్రసాదరావు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫానులు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైఫరిత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడానికి వాతావరణ అంశాల ఆధారంగా సంబధించిన పంట నష్టాన్ని అంచనా వేసి భీమా పరిహారం చెల్లించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొర్రపాటివారిపాలెం సర్పంచి కె శ్రీదేవి, విఠలాపురం సర్పంచి ఎం ఇంద్రసేనారెడ్డి, తహశీల్దార్ కె సంజీవరావు, డిటి ఇమ్మానియేల్, విఎఎలు నాగరాజు నాయక్, అశోక్, వెంకటరావు, ఎఇఓలు నాగరాజు, రాజసుందరి, రైతులు, ఆత్మ బిటిఎం కె రామిరెడ్డి పాల్గొన్నారు.


కేకు కట్ చేస్తున్న కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కైపు వెంకటకృష్ణారెడ్డి

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-దర్శి

కాంగ్రెస్ ఇన్‌చార్జి, అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కురిచేడు రోడ్డులోని శ్రీసాయి వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కైపు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కరిపిరెడ్డి శ్రీరామిరెడ్డి, జాషువా, మస్తాన్‌వలి, సురేష్, ప్రతాప్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏపిడి రాజారావు

నాణ్యతగా పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - సిఎస్ పురం

ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పశువుల షెడ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ఆ పథకం ఏపీడి రాజారావు తెలిపారు. ఉపాధి కార్యాలయంలో సిబ్బందికి పశువుల షెడ్లు మంజూరైన వారికి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్లు మంజూరైన గ్రామాల్లో వీలైనంత త్వరగా పనులు చేపట్టాలని అన్నారు. లబ్ధిదారులు పనుల నిర్మాణంలో అలసత్వం చేయకుండా వెంటనే ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమం ఎంపిడిఓ రంగ సుబ్బరాయుడు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు


బసవాపురం సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి


ఎమ్మెల్యే నారాయణరెడ్డికి దరఖాస్తు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కొనకనమిట్ల

భూ సమస్యల సత్వర పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ఉద్దేశమని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని బసాపురం, ముంబైపాలెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు తహశీల్దారు ఆవుల సురేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. బసాపురంలో జరిగిన సదస్సులో ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ సదస్సులో వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కార మార్గం చూపాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. గత ప్రభుత్వం దుర్మార్గ పాలన చేసి ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. ప్రజలకు చేరువయ్యే విధంగా పరిపాలన చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పశ్చిమప్రాంత ప్రజానీకాన్ని మోసం చేసి ప్రాజెక్టు పూర్తయిందని గొప్పలు చెప్పుకుని ఆర్భాటంగా ప్రారంభించారని దుయ్యబట్టారు. శ్రీపూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పనులు ఇప్పటి నుండి శరవేగంగా చేస్తే రెండేళ్లలో పూర్తవుతుందని అన్నారు. రైతుల పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలంటే మరో రెండేళ్లు పడుతుందని అన్నారు. స్థలాలు, భూములు, మద్యంపై వైసిపి ప్రభుత్వం దృష్టి సారించి ప్రజల బాగోగులు పట్టించుకోలేదని ఆరోపించారు. ఐదేళ్లలో గ్రామాల్లో రోడ్డు లేదు, మట్టి పోయలేదు, గుంతలలో ప్రజానీకం ప్రయాణం చేయాల్సిన దుస్థితి కల్పించారని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన కోసం యువ నాయకుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వివిధ దేశాలు తిరిగి ప్రాజెక్టులు తెచ్చేందుకు నిరంతరం కష్టపడుతున్నారు. 45ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. తహశీల్దారు ఆవుల సురేష్ మాట్లాడుతూ ముమ్మాయపాలెం, బసవపురం రెవెన్యూ సదస్సులలో 25 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. బసాపురం కాలనీవాసులు స్మశానానికి స్థలం కేటాయించాలని దరఖాస్తు చేయగా వెంటనే స్మశానానికి సంబంధించిన స్థలాన్ని తహశీల్దారు పరిశీలించారు. ముమ్మాయపాలెం ఎస్సీ కాలనీవాసులు తాగునీటి సమస్య కోసం అనేక ఇబ్బందులు పడుతున్నామని, ఒక్క చేతి పంపులోనే అరకొరగా నీరు వస్తున్నాయని, 80 కుటుంబాలకు సరిపోక అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేసే వారిని, ప్రస్తుతం ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా నిలిపివేయటంతో అవస్థలు పడుతున్నామని బి కుమారి, పాలకూరవమ్మ, ఎం శ్యామల మరి కొంత మంది వివరించారు. నీటి సమస్య పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్దారు ఆవుల సురేష్, తెలుగు యువత టిడిపి రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, బీసీసెల్ నాయకులు అంకాల రోశయ్య, టిడిపి మాజీ మండల కన్వీనర్ కనకం నరసింహారావు, కాట్రగుంట మాజీ ఎంపీటీసీ కందేర నాసరయ్య, వెలుగొండ దేవాలయ మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఎంబాడి ఈశ్వరమ్మ, ఎంబాడి పెద్దన్న, మిడతల నాగేశ్వరరావు, ఐటిడిపి బరినే గోపి, భీమాంజనేయరెడ్డి, కప్పల ఆంజనేయులు, అంకాల మల్లికార్జున్ పాల్గొన్నారు.

దర్శి : రెవిన్యూ సమస్యలన్నీ రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకునేందుకు ఇది ఒక వేదికని తహశీల్దారు ఎం శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలంలోని రామచంద్రాపురంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 17అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. అందులో ప్రధానంగా ఎక్కువ భాగం పట్టాదారు పాస్ పుస్తకాలు కోసం దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఆన్‌లైన్ సబ్ డివిజన్ సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిటి వెంకటేశ్వరరావు, ఆర్ఐ పి శ్రీనివాసరావు, విఆర్ఓ నాసరయ్య, సర్పంచి మారెళ్ళవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తాళ్ళూరు : గ్రామాలలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండలంలోని విఠలాపురం సర్పంచి మారం ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సంజీవరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించేందుకు ఇదొక వేదికన్నారు. సమస్యలు ఉన్న వాళ్లు దరఖాస్తులు ఇచ్చుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 17 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఎస్సీలు స్మశాన స్థలం అడిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు, విఆర్ఓ రమణారెడ్డి, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దర్శి తహశీల్దార్ ఎం శ్రావణ్‌కుమార్


మాట్లాడుతున్న విఠలాపురం సర్పంచ్ మారం ఇంద్రసేనారెడ్డి


ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ధాన్యం కొనుగోళ్లపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని లంకోజన పల్లి, రాజంపల్లి, బొట్లపాలెం రైతు సేవ కేంద్రాలలో ప్రకాశం జిల్లా సివిల్ సప్లైస్ అధికారి జి వరలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ దేవ ప్రసాద్, సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బాలాజీనాయక్, టెక్నికల్ ఎఓ సంగమేశ్వర్‌రెడ్డి, ఎఒ వి బాలకృష్ణ నాయక్ రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొలుగోలు, పౌర సరఫరాల సంస్థ ద్వారా వరి మద్దతు ధరకు రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రైతులకు అందుబాటులో ఉండాల్సిన గోనె సంచులు, పట్టాలు ఇతర అవసరమైన వస్తువులను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం తరపున ధాన్యం కొనుగోలు గురించి వివిధ నాణ్యత ప్రమాణాలను వివరించారు. పౌర సరఫరాల సంస్థ ద్వారా ఖరీఫ్ 2024-25 పంట కాలానికి సంబంధించి రైతులు తమ వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకుగాను తమ వివరాలను రైతు సేవా కేంద్రాల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. బిపిటి 5204 వంటి గ్రేడ్ ఏ రకం క్వింటాకు రూ.2320, సాధారణ రకం రూ.2300కు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అలా రైతుల వద్ద కొనుగోలు చేసిన దాన్యంకు నగదును నేరుగా రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాల వద్ద తమ సమస్యలను 1967 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాలని అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు తుఫాను ప్రభావానికి రైతులు పంట కోతలకు అణువుగా చూసుకొని ప్రారంభించు కోవాలని అన్నారు. ఒకవేళ ముందస్తుగా కోసి ఉన్నట్లయితే ఎకరానికి 25 కేజీల ఉప్పును ధాన్యం మీద పిచికారీ చేయాలన్నారు. ముందస్తుగా టార్పాలిన్ పట్టలను సేకరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, విఆర్ఓలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.


దాతలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

దాతల సహకారం అభినందనీయం

ప్రజాశక్తి-సిఎస్ పురం

పాఠశాల అభివృద్ధికి దాతలు సహకారం అభినందనీయమని సిఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదర్‌వన్నీసా బేగం తెలిపారు. మండలంలోని ముండ్లపాడు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె చెన్నయ్య అధ్యక్షతన దాతలకు సన్మానం సోమవారం నిర్వహించారు. గ్రామానికి చెందిన సానా శివారెడ్డి పాఠశాలలో సరస్వతి విగ్రహం ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన గజ్జల కోటిరెడ్డి, పాఠశాల చైర్మన్ తోట నారాయణ స్వామిలకు, విగ్రహం దాత సానా శివారెడ్డిలకు పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముసాని వెంకటనారాయణ, మాలకొండారెడ్డి, లక్ష్మీనారాయణ, పి మాలకొండయ్య, బోర్రాజు చిన్ననారాయణ పాల్గొన్నారు.

పోలీసుల సమక్షంలో రహదారి నిర్మాణం

ప్రజాశక్తి- భట్టిప్రోలు

అనేక సంవత్సరాలుగా వివాదాలతో కొనసాగుతున్న రహదారి నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. కోర్టు ఆదేశాల మేరకు పోలీసుల సమక్షంలో అధికారులు రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని లవరం దళితవాడలో కొన్ని గహాలకు వెళ్లే రహదారి లేదు. ప్రజా ప్రయోగ స్థలంలో రహదారిని నిర్మించాలని బాధితులు కోరుతున్నారు. కమ్యూనిటీ స్థలంలో రహదారి నిర్మించవద్దని కొందరు అడ్డుచెబుతున్నారు. రెండు, మూడు ఇళ్ల వారికి కోసం రహదారి ఏర్పాటు చేయడం ఏమిటని గామస్తులు అడ్డుకున్నారు. గత టిడిపి ప్రభుత్వ హయం నుంచి ఈ వివాదం నడుస్తోంది. 2021లో కమ్యూనిటీ స్థలంలో



స్థానికులతో మాట్లాడుతున్న పోలీసు అధికారులు

రహదారి నిర్మాణం చేపట్టాలని పంచాయతీ పాలక వర్గం తీర్మానం చేసింది. ఆ తీర్మానాన్ని అనుసరించి ఓ బాధితుడు కోర్టును ఆశ్రయించాడు. దీంతో కమ్యూనిటీ స్థలంలో రహదారిని నిర్మించుకోవచ్చునని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ గ్రామస్తులు రహదారి నిర్మాణం చేపట్టడానికి వీలులేదని పట్టుబట్టారు. దీంతో అధికారులు పోలీసుల బందోబస్తు నడుమ సిసి రహదారి నిర్మాణానికి కీవాల్ ఏర్పాటు చేశారు. దీంతో అనేక సంవత్సరాలుగా వివాదాస్పదంగా మారిన రహదారి నిర్మాణం పనులు సుఖాంతయ్యాయి. ఈ కార్యక్రమంలో రేపల్లె సిఐ వీరాంజనేయులు, భట్టిప్రోలు ఎస్ఐ ఎం.శివయ్య, కొల్లూరు, వేమూరు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, తహశీల్దారు మేక శ్రీనివాసరావు, ఎంపిడిఒ రమణ, ఇఒపిఆర్‌డి ఊహారాణి, విఆర్ఒ లక్ష్మి తదితరులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

59 మంది ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి- అద్దంకి

శింగరకొండలోని కట్టా రామ కోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జెకెసి వారి ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ వేల్పుల మోహన్‌రావు అధ్యక్షతన జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో గ్లోసరి స్టాఫ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, ముత్తూట్ మినీ ఫైనాన్స్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ తదితర కంపెనీల ప్రనిధులు పాల్గొన్నారు. మొత్తం 114 మంది నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాకు హాజరయ్యారు. అందులో 59 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు, ఐక్యూ ఇసి కోఆర్డినేటర్ సత్యనారాయణ, జెకెసి కోఆర్డినేటర్ షర్మిల రాణి, శిఖామణి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.



ఇనుప గేటును ప్రారంభిస్తున్న దాత

ఇనుప గేటు బహూకరణ


ప్రజాశక్తి- సంతమాగులూరు

సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలోని ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి రూ.75 వేల విలువైన ఇనుప గేటును గురిజేపల్లి గ్రామానికి చెందిన అడ్వకేట్ శ్రీగిరిరాజు నాగేశ్వరరావు బహూకరించారు. 15 ఏళ్లుగా మెయిన్ గేట్ లేక పోవడంతో పశువులు, జీవాలు, పందులు విద్యాలయం ఆవరణలో సంచరిస్నున్నాయి. దీంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్నారు. అడ్వకేట్ గిరిరాజు నాగేశ్వరరావు తన సొంత నిధులతో గేటు తయారు చేయించారు. గేటు ఏర్పాటు చేయించి సోమవారం ప్రారంభించారు.. అనంతరం దాత శ్రీగిరిరాజు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదావాలన్నారు. క్రమ శిక్షణతో చదువుకొని ఉతన్న శిఖరాలకు చేరాలన్నారు. త్ద్వారా తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా కస్తూరిబా గాంధీ ఎస్ఒ శ్రీలక్ష్మి, ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు, దినేష్ కుమార్ దాత గిరిరాజు నాగేశ్వరరావుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి-వేటపాలెం

ఈనెల 22న గణిత శాస్త్ర మేధావి శ్రీ రామానుజన్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని పందిళ్ల పల్లి హైస్కూల్‌లో రాష్ట్రస్థాయి గణిత శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో గణిత శాస్త్ర ప్రతిభా పరీక్ష సోమవారం నిర్వహించారు. తొలుత ప్రతిభా పరీక్ష పత్రాలను ప్రధానోపాధ్యాయుడు మెడబలిమి శేఖర్‌రావు, వేటపాలెం, దేశాయిపేట, అక్కయ్యపాలెం కొత్తపేట హైస్కూల్‌కు చెందిన గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు కటకం నారాయణరావు, గుంటూరు శివ శంకర్, మెడబలిమి డేవిడ్ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శేఖర్‌రావు మాట్లాడుతూ ప్రతిభా పరీక్షలు గణితంలోనే కాకుండా, అన్ని సబ్జెక్టుల్లో ఆ సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు నిర్వహిస్తే విద్యార్థులు ముందు ముందు జరిగే పబ్లిక్ పరీక్షలకు చక్కగా సమాయత్తం కాగలరని తెలిపారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు కటకం నారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే శ్రీ రామానుజం లాంటి గణిత శాస్త్ర మేధావులను ఆదర్శంగా తీసుకొని గణితంలో మంచి ప్రతిభ కనపరచాలన్నారు. గణితంలో మంచి ప్రతిభ కనపరిచిన వారు నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను కూడా



ప్రశ్నా పత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

అవలీలగా పరిష్కరించుకుంటూఉన్న స్థాయికి చేరుతారని తెలిపారు. గణితాన్ని అవగాహన చేసుకుంటే గణితంతో పాటు అన్ని సబ్జెక్టులు సులభంగా అవగాహన చేసుకోవచ్చునని తెలిపారు. వేటపాలెం బాలికల ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు, జిల్లా రిసోర్స్ పర్సన్ వసుధ మాట్లాడుతూ ప్రతిభా పరీక్షాలోని విజేతలకు చిన్నగంజాం హైస్కూల్ నిర్వహించే గణిత కాంప్లెక్స్ సమావేశంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రతిభా పరీక్షకు ఇన్విజిలేటర్లుగా టి. వెంకటేశ్వర్లు, కె. నాగేశ్వరరావు, బి .మోహన్ రావు, నాగరాజు, వై .రత్నం బత్తుల నీలిమ, యు. వేణు గోపాలరావు, భవానీ దేవి,ప్రసన్న, నరసింహం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.హైమారావు, పద్మావతి,జయరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత 'చెన్నుపాటి'కి నివాళి

ప్రజాశక్తి - నిజాంపట్నం

ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు చెన్నిపాటి లక్ష్మయ్య ఉపాధ్యాయ ఉద్యమంలో ఎనలేని సేవలు అందించినట్లు యుటిఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు జె.వినయ్ కుమార్ తెలిపారు. స్థానిక యుటిఎఫ్ మండల కార్యాలయంలో చెన్నుపాటి వర్ధంతి సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమానికి చెన్నుపాటి బాటలు వేసినట్లు తెలిపారు. తన జీవితాంతం ఉపాధ్యాయ ఉద్యమానికి అంకితమైన మహానుభావుడు చెన్నుపాటి లక్ష్మయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.బాపయ్య , మండల అధ్యక్షుడు ఎర్రగళ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి హుస్సేన్, కోశాధికారి కుమార్, జిల్లా కౌన్సిలర్లు



నిజాంపట్నంలో నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

హరిబాబు, రాజేష్ మాలిక్, సిపిఎస్ కన్వీనర్ రమణ, ఆడిట్ కమిటీ సభ్యుడు మరక ఆంజనేయులు, మండల కార్యదర్శి సాంబయ్య తదితతరులు పాల్గొన్నారు

చీరాల : స్థానిక యుటిఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సీనియర్ నాయకులు జి.సూరిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో యుటిఎఫ్ బాపట్ల జిల్లా సహాధ్యక్షులు బిక్షాల బాబు ,జిల్లా కార్యదర్శి పి. సురేష్ ,జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ పి. సీతారామరాజు, జిల్లా ఎయిడెడ్ కన్వీనర్ కుర్రా శ్రీనివాసరావు, చీరాల పట్టణ అధ్యక్షుడు ఎన్ రాజేష్, మండల అధ్యక్షుడు ఎం. శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



చీరాలలో నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు



విద్యార్థులను అభినందిస్తున్న ఎస్ఐ

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి- సంతమాగులూరు

పల్నాడు జిల్లా చిలకలూరిపేట లోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఇటీవల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ మెమోరియల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో కరాటే, కుంగ్ ఫూ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సంతమాగులూరు మండలం పరిధిలోని ఏల్చూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు పాల్గొని తమ సత్తాను చాటారు. ఆరు బంగారు, మూడు సిల్వర్, రెండు క్యాంస పతకాలు సాధించి ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. విజేతలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పట్టాభి రామయ్య సోమవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఇటి, కోచ్ అఖిల్, పాఠశాల ఎస్ఒ శ్రీలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.



తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

తహశీల్దారుకు వినతి

ప్రజాశక్తి-చిన్నగంజాం

వికలాంగుల ఇంటి స్థలాలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి జి. ప్రతాప్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దారుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని 58 మంది వికలాంగులకు గతంలో సర్వే నంబర్ 593లో ఒక్కొక్కరికి 1. 30 సెంట్ల చొప్పున మంజూరు చేసినట్లు తెలిపారు. ఆ స్థలాల్లో వికలాంగులు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. అయితే కొందరు ఆ భూములను దౌర్జన్యంగా ఆక్రమించినట్లు తెలిపారు. స్థలాలు ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వికలాంగులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి- అద్దంకి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలను అమలు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు నీలం నాగేంద్రరావు కోరారు. స్థానిక అంబేద్కర్ భవనంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్‌సి,ఎస్‌టిల ఐక్యతను చీల్చే క్రిమిలేయర్, వర్గీకరణ అమలుకు సైసై అంటున్నారని తెలిపారు. ఎస్‌సి,ఎస్‌టిల సంక్షేమం కోసం నిధుల మంజూరుకు మందుకు రావడం లేదన్నారు. మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు రిజర్వేషన్లకు వ్యతిరేకమని తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్నికలను హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు అంకం కిరణ్ కుమార్, బత్తుల మోహన్‌రావు,, కాకుమాను రవి, ఎర్ర మోతు నారాయణ, బొనిగల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ప్రజాసమస్యలపై వస్తున్న అర్జీలను తక్షణమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు ప్రజాసమస్యలపై వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, వాటిని పి.జి.ఆర్.ఎస్‌లో నమోదు చేయాలని చెప్పారు. జిల్లా అధికారులు సంబంధిత శాఖల పరిధిలోని పనులను పూర్తిచేయటమే కాకుండా పూర్తయిన పనుల వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలన్నారు. పాఠశాల భవనాల మరమ్మతులు మరియు మౌలిక వసతులు కల్పన కోసం ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వం అధికారులకు ఇచ్చిన లక్ష్యాలను నిర్దేశ సమయంలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అర్జీల ద్వారా తమ సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్‌కు విన్నవించారు. ప్రభుత్వ పరిధిలో చేయదగిన వాటికి తక్షణమే పరిష్కార మార్గం చూపారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి పద్మ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాజ్ దిబోరా, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఉమా, గుంటూరు జిల్లాపరిషత్ డిప్యూటీ సి.ఇ.ఓ కష్మా, జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్, గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రెవెన్యూ సదస్సులు జయప్రదమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. జిల్లాలో రెవెన్యూ సదస్సులపై సంబంధిత అధికారులతో సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ చెప్పారు. పర్చూరు మండలం చిననందిపాడు గ్రామంలో సోమవారం జరిగే రెవెన్యూ సదస్సుకు రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పి సిసోడియా హాజరవుతారన్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ దస్త్రాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సదస్సు నిర్వహణలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేకు సంబంధించిన దస్త్రాలన్నీ సిద్ధంగా ఉంచాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్, బాపట్ల ఆర్డీవో పి గ్లోరియా, కెఆర్‌ఆర్‌సి ఎస్‌డిసి లవన్న, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు పునరావృతం కానీయొద్దు..: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను తెలియజేయ డానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 37 మంది అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సిఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజ సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఆర్జీల పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో వచ్చే అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల



ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

పరిష్కార వేదిక కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని హితవు పలికారు. వచ్చిన ప్రతి ఒక్క అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రతి రోజూ లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన వినతులను చూడాలన్నారు. వచ్చిన అర్జీలకు సరైన పరిష్కారం చూపుతూ, రీ ఓపెన్ కేసులు రాకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో 223 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, లోకేశ్వరరావు పాల్గొన్నారు.



జేసికి సమస్య విన్నవిస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

ఎస్‌సి హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

జెసికి ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దర్శి ఎస్‌సి బాలుర కళాశాల వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ కోరారు. సోమవారం ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సిహెచ్ వినోద్ మాట్లాడుతూ దర్శి ఎస్‌సి బాలుర కళాశాల వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు. వారం రోజుల క్రితం పరిశీలన చేసి సమస్యలు వెలుగులోకి వచ్చిన వాటిలో కొన్ని సమస్యలు కూడా నేటికీ పరిష్కారం కాలేదన్నారు. దళిత విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వీడి హాస్టల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. జెసిని కలిసిన వారిలో ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరాస్వామి, నాయకులు దేవా ఉన్నారు.

ప్రజా ఉద్యమాల వారధి

సామాజిక ఉద్యమాల సారథి తవనం

- శాసనసభ్యునిగా అత్యంత సాధారణ జీవితాన్ని గడిపిన ప్రజానేత
- కష్టజీవుల కోసం కడ వరకూ పోరాడిన చెంచయ్య

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నిరుపేద కుటుంబంలో పుట్టి అసమాన పోరాటాలకు నాయకత్వం వహించారు తవనం చెంచయ్య.. కష్టజీవులకు అండగా అనేక పోరాటాలు నిర్వహించారు. కులవివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారు. భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన ప్రజా పోరాట యోధుడు, కీర్తిశేషులు తవనం చెంచయ్య జీవితంపై ప్రత్యేక కథనం..

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కొరిశపాడు మండలం, ప్రాసంగలపాడుకు చెందిన తవనం లింగయ్య సుబ్బమ్మ దంపతులకు ఐదో సంతానంగా తవనం చెంచయ్య 1992లో జన్మించారు. వారిది నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబం. ప్రాథమిక చదువుకు కూడా పూర్తిగా నోచుకోని స్థితి. 14 సంవత్సరాల వయసులో గ్రామంలోని కుమ్మరశెట్టి వద్ద ఒకటిన్నర సంవత్సరం పాటు పాలేరుగా పనిచేశారు. ఆ కాలంలో గ్రామానికి చెందిన పిన్నిక అయ్యవారు మాగులూరి రాఘవులు, నందికోలు చిన్న అయ్యోరు లాంటివారు కమ్యూనిస్టు పార్టీ సమావేశాలు జరుపుతుండేవారు. ఆనాటి యువకులుగా ఉన్న చెంచయ్యతో పాటు మరికొందరిని అవి ఆకర్షించాయి... దోపిడీ, అంటరానితనం, అవమానాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆ సమావేశాల్లో చర్చించే అంశాలు చెంచయ్యను ఉత్తేజపరిచాయి.

ఆ రోజుల్లో పనులు చేసినందుకు కూలీలకు ధాన్యం (పిచ్చ మానికలు) ఇచ్చే పద్ధతిలో జరిగే మోసాన్ని గుర్తించి మొదటిగా ఆ గ్రామంలో పోరాడారు చెంచయ్య. ఇది చుట్టుపక్కల గ్రామాల మీద ప్రభావం చూపి అక్కడ కూడా అటువంటి పోరాటాలు జరిగాయి. దీనితో వ్యవసాయ కార్మిక సంఘం ఆ ప్రాంతంలో ప్రారంభమైంది.

దళితులు చెప్పులు తొడుక్కొని చుట్ట తాగుతూ గ్రామంలో తిరగకూడదు అనే ఆంక్ష ఆరోజుల్లో ఉండేది. దీన్ని ఎదుర్కొనేందుకు చెంచయ్య నాయకత్వంలో కొందరు యువకులు చెప్పులు వేసుకుని చుట్ట కాలుస్తూ పెత్తందారులున్న ప్రాంతంలో తిరగాలని నిర్ణయించారు.



తవనం చెంచయ్య (ఫైల్)

బలహీన వర్గాలకు చెందిన ఒక యువకుడు పెళ్లి చేసుకుని గుర్రం మీద ఊరేగుతూ గ్రామంలోకి రాగా పెత్తందారులు దాడి చేశారు. తవనం చెంచయ్య దాన్ని ఎదిరించి ఆ ఊరేగింపును తెల్లవార్లూ నిర్వహించారు. ఈ పోరాటాలతో కమ్యూనిస్టు భావజాలం వైపు గ్రామంలో మరికొంతమంది యువత ఆకర్షితులయ్యారు.

కొనికి, దుద్దుకూరు ప్రాంతంలో తిమ్మరాజు లక్ష్మీనారాయణ, ఒంగోలు ప్రాంతంలో మాదాల నారాయణస్వామి లాంటి వారు చేస్తున్న పోరాటాలు వీరికి మరింత ఉత్సాహాన్నిచ్చాయి. అణగారిన వర్గాలకు చెరువుల్లో, బావుల్లో నీళ్ల తోడుకునే హక్కు కోసం పోరాటాలు చేశారు. ప్రభుత్వ బంజర్లు, మిగులు భూములు పంచాలని చేసిన పోరాటాలతో వేలాది ఎకరాలు పేదలకు సాధించి పెట్టారు.

ఈ క్రమంలోనే 1948లో చెంచయ్య కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొందారు. 1953లో కొప్పోలులో జరిగిన ఒంగోలు తాలూకా పార్టీ మొదటి మహాసభలో నల్లూరి అంజయ్య కార్యదర్శిగా, ఆ కమిటీలో సభ్యునిగా చెంచయ్య ఎన్నికయ్యారు. 1959లో పార్టీ గుంటూరు జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక య్యారు. 1956 నుండి 2009 వరకు వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన బాధ్యతలు చూశారు.

1964లో కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక వచ్చిన సందర్భంలో సిపిఎం వైపు ఉన్న చెంచయ్య, 1967లో ఉద్యమంలో వచ్చిన దుందుడుకువాదంతో అటువైపు కొట్టుకుపోయారు. అది సరైన మార్గం కాదని గ్రహించి 1971లో తిరిగి సిపిఎం వైపు వచ్చారు. 1977లో పార్టీ సభ్యత్వం తిరిగి ఇచ్చారు.

1962లో ఏర్పడిన సంతనూతలపాడు అసెంబ్లీకి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. తిరిగి 1994లో సిపిఎం నాయకుడిగా టిడిపి మద్దతుతో అదే నియోజకవర్గం నుండి ఘన విజయం సాధించారు. సంపాదన కోసం పదవులను మార్చుకుంటున్నటువంటి కాలంలో పదవులను ప్రజాఉద్యమాలకు సాధనంగా చెంచయ్య చేసి చూపారు. గెలిచింది సంతనూతలపాడులో అయినా, జిల్లావ్యాప్త ఉద్యమాలకు నాయకత్వం వహించారు. శాసనసభ్యునిగా అత్యంత సాధారణ జీవితాన్ని గడిపారు. ఆయన భార్య సుబ్బాయమ్మ మహిళా ఉద్యమ నేతగా, కూలి పనులు చేస్తూ కుటుంబ నిర్వహణకు తోడ్పడ్డారు.

1978లో జిల్లా సిపిఎం ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడిగా, 1981 నుండి జిల్లా కమిటీ సభ్యుడిగా, 1990 అక్టోబర్ నుండి 2004 డిసెంబర్ వరకు జిల్లా కార్యదర్శిగా తవనం పనిచేశారు.

సుమారు మూడు సంవత్సరాల జైలు జీవితం, మరో మూడు సంవత్సరాల అజ్ఞాత జీవితం గడిపారు. అనేకమార్లు అరెస్టులు, అక్రమ నిర్బంధాలకు గురైన ఆయన ప్రజా పోరులో ఎన్నడూ వెన్నుచూపని యోధుడిగా నిలిచారు. కడవరకూ కష్టజీవుల రాజ్యం కోసం పోరాడారు. నిస్వార్థ నేతకు నిలువెత్తు నిదర్శనంగా, సామాజిక సమరాలకు సమరశీల సారథ్యం వహించిన తవనం చెంచయ్య జీవితం ఆదర్శనీయం.. అనుసరణీయం..